# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 177 | వరంగల్ | గురువారం, 02 ఏప్రిల్ 2026 | పేజీలు : 02


## దేశవ్యాప్తంగా ప్రారంభమైన జనగణన



ఢిల్లీ : పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జనాభా లెక్కింపు జనగణనలో పాల్గొని వివరాలు నమోదు చేసుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. మొత్తం రెండు దశల్లో జనగణన చేపట్టనున్నారు.



# సమష్టి నిర్ణయాలతో అభివృద్ధి వైపు అడుగులు

- **అభివృద్ధిలో పార్టీలకతీతంగా కీలక నిర్ణయాలు**
- **కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టిన పాలకుర్తి పాలకవర్గ సభ్యులు**
- **నలుగురి నోట్లో నానుతున్న పంచాయతీ పనితీరు**

**(కమ్మగాని రమేష్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు)**

పాలకుర్తి మేజర్ గ్రామపంచాయతీ పనితీరు గాడిలో పడుతున్నట్లు తెలుస్తోంది. నలుగురు ఒకే దారిలో నడిస్తేనే బాట ఏర్పాటవుతుంది. కొన్నింటిలో ఒక్కరితో ఏమీ సాధ్యం కాదు కూడా, అలా సమష్టి నిర్ణయాలతో అభివృద్ధి వైపు వేగంగా అడుగులు వేస్తున్నారు పాలకుర్తి పంచాయతీ పాలకవర్గ సభ్యులు. పార్టీలకతీతంగా పట్టణ అభివృద్ధి కోసం ఒక్కతాటి పైకి వస్తున్నారు. పల్లె బాగుకు బలమైన నిర్ణయాలతో అభివృద్ధి వైపు దూసుకుపోతున్నారు. సర్పంచి కమ్మగాని విజయ నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు సలహాలు, సూచనలు అందజేస్తున్నారు. వాటిని పరిశీలించి సాధ్య అసాధ్యాలపై కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇటీవల కొన్ని పనులను చేపట్టాలని తీర్మానం కూడా చేశారు. దీన్ని బట్టి అర్థమవుతుంది, అభివృద్ధి వైపు సాగుతున్నారని. ముఖ్యంగా శుభ్రమైన తాగునీరు సరఫరా, పారిశుద్ధ్య పై ప్రధానంగా దృష్టి పెట్టారు. కాలనీలో పిచ్చి మొక్కలు, చెట్లు లేకుండా చర్యలు చేపట్టారు. అభివృద్ధి ప్రధాన ఎజెండాగా దూసుకుపోతున్నారు. ఇలాంటి నూతన పరిమాణం అభివృద్ధికి శుభ సూచకమని ప్రజలు గుసగుసలాడుతున్నారు.





## ధాన్యం సేకరణ ప్రక్రియ పక్కాగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**జనగామ, పాలకుర్తి వాణి:** రబీ సీజన్లో రైతులు పండించిన ధాన్యాన్ని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి సజావుగా కొనుగోళ్లు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బెన్షాలోమ్ తో కలిసి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అవసరమైన చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లాలో రబీ ధాన్యం కొనుగోళ్లు జరగాలన్నారు. డీఎంసీఎస్ హాథీరామ్, ఆర్డీఓ శ్రీనివాస్ గౌడ్, డీఏఓ అంబికా సోనీ, డీఆర్డీఓ వసంత, డీసీఎస్ఓ పావని, డీసీఓ కోదండ రాములు, డీఎంఓ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

### పర్యావరణ రక్షణపై దృష్టి

జనగామ జిల్లాలో రైతుల ఆరోగ్యం, పర్యావరణ రక్షణను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయంలో ఉపయోగించే అత్యంత ప్రమాదకర కలుపు నివారణ మందు పారాక్వాట్ (Paraquat) వినియోగంపై తాత్కాలికంగా 60 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించినట్లు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు.



పాలకుర్తి
వాణి
2
epaper.palakurthivani.com
మన పల్లె.. మన ముచ్చట్లు | గురువారం, 02 ఏప్రిల్ 2026ss

# జాతర ఏర్పాట్లు గాలికి..

## ధ్వంసమవుతున్న పరికరాలు



**పాలకుర్తి టౌన్, పాలకుర్తి వాణి :** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ ఆలయంకు తరతరాల చరిత్ర ఉంది. అయితే దేవస్థానంలో చేపట్టిన పనులపై నిర్లక్ష్యపు నీడ కమ్ముకుంది. ఫిబ్రవరిలో మహాశివరాత్రి సందర్భంగా వివిధ రకాల జాతర పనులు చేపట్టారు. తాత్కాలిక పనులు కావడంతో లక్షల్లో ఖర్చు కూడా చేశారు. కానీ ఆయా పనుల్లో వాడిన పరికరాలు, వస్తువులను మాత్రం గాలికి వదిలేశారు. ప్రస్తుతం మరుగుదొడ్డి పాత్రలు, కులాయి నల్లాలు, ఇతరత్రా వస్తువులు ధ్వంసం అవుతున్నాయి. దీంతో ఏటేటా నిర్వహణ వ్యయం మరింతగా పెరుగుతుంది. వాటిని భద్రపరచాలని భక్తులు కోరుతున్నారు. ఈ విషయంపై అధికారులను వివరణ కోరగా ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తానన్నారు.



# పాత కార్మిక చట్టాలను పునరుదరించాలి

**పాలకుర్తి, పాలకుర్తి వాణి :** కార్మికుల కష్టాలను గాలికి వదిలిపెట్టిన కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల అభివృద్ధి పాలన సాగిస్తున్నాయని కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్. లను వెంటనే రద్దుచేసి పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్యాల సోమన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకుర్తి మండల కేంద్రంతో పాటు బొమ్మ రా, ఎన్టీఆర్ నగర్, గోపాలపురం, కొండాపురం, వావిలాలతో పాటు వివిధ గ్రామాలలో సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ప్లే కార్డ్స్ తో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమన్న పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కొడకండ్ల ప్రాజెక్టు అధ్యక్షురాలు పెంతల బిక్షం, మండల కార్యదర్శి బి శ్రావణి, పులి శోభ,విజయలక్ష్మి, మీనా, జి కుమార్, టి రాజు, ఏ సమ్మన్న, డి పెద్దాపురం, జి సమ్మయ్య, కే అశోక్, ఏ సోమచంద్రు, సందీప్, ఎల్లయ్య, సారయ్య, అబ్బాస్, ఉప్పలయ్య, సోమయ్య, తార, నాగమణి, పూలమ్మ తదితరులు పాల్గొన్నారు.




# హెల్మెట్ లేకుంటే రావొద్దు!

**మహబూబాబాద్, పాలకుర్తి వాణి:** నేటి ఆధునిక కాలంలో అందరూ కొత్త రకం ఆలోచనలకు శ్రీకారం చుడుతున్నారు. తాజాగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకుండా తమ గ్రామంలోకి రావొద్దని మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం వెంకట్రాంపురం గ్రామస్థులు గ్రామ శివారులో మంగళవారం బ్యానర్ ఏర్పాటు చేశారు. ఈ ఆలోచన సరికొత్త విధానానికి నాందిగా పలువురు భావిస్తున్నారు.

# ఎస్పీని కలిసిన మహబూబాబాద్ రూరల్ సీఐ

**మహబూబాబాద్, పాలకుర్తి వాణి:** మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ సిఐగా అంజలి బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆమె మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాదపూర్వకముగా కలిశారు.



WANTED
విలేకరులు కావలెను
పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..
9866366702, 9963261745



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341